# రక్తమోడుతున్న రహదారులు

## అతివేగం, మద్యంమత్తే కారణం

**అర్ధరాత్రి వీకెండ్ పార్టీలతో ముప్పు**
**పబ్బులుగా మారిన ఫామ్‌హౌస్‌లు**
**నాలుగు నెలల్లో 1232 ప్రమాదాలు**

సిటీబ్యూరో, జూన్ 12 (నమస్తే తెలంగాణ): వీకెండ్ పార్టీలు... బర్త్ డే పార్టీలు చేసుకొని అర్ధరాత్రుల్లో ద్విచక్రవాహనాలు.. కార్లపై అతివేగంగా ప్రయణాలు చేస్తూ ప్రమాదాలకు గురవుతున్న యువత ప్రాణాలు కోల్పోతున్నారు.. అతివేగం, నిర్లక్ష్యం డ్రైవింగ్‌తో శివారులోని రహదారులు రక్త సిక్తమవుతున్నాయి. అతివేగానికి, మత్తు పదార్థాల ప్రభావం కూడా తోడవుతుండడం ప్రమాదాలు జరుగుతున్నాయి. నగర శివారుల్లో ఫామ్‌హౌస్‌ల సంస్కృతి రోజు రోజుకు పెరుగుతుంది. ఈ ఫామ్ హౌస్‌లు నేడు పబ్బులను తలదన్నేలా మారాయి, మద్యం, మత్తు ఇక్కడ యథేచ్ఛగా కొనసాగుతుంది. ఈ ఏడాది మొదటి నాలుగు నెలల్లో రాచకొండ కమిషనరేట్ పరిధిలో 1232 రోడ్డు ప్రమాదాలు జరుగగా అందులో 243 మంది మృతి చెందారు. అతివేగానికి సంబంధించిన ఘటనలలో 173 మంది ఉన్నారు. హైదరాబాద్ శివారులలోని ఘట్‌కేసర్‌లో జరిగిన ప్రమాదంలో ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు మృతి చెందగా తాజాగా యాచారం ఠాణా పరిధిలో కారు, ప్రైవేట్ బస్సు ఢీకొన్న ఘటనలో ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటనలో దాయాదులైన ఐదుగురు యువకులు ఒకే కుటుంబానికి చెందిన వారు ఉన్నారు. మృతి చెందిన వారిలో కొందరు వివాహమై భార్య, పిల్లలు కూడా ఉన్నారు.

### నాలుగు నెలల్లో జరిగిన ప్రమాదాలు

| ట్రాఫిక్ ఉల్లంఘన | రోడ్డు ప్రమాదాలు | మృతులు |
|---|---|---|
| అతివేగం | 830 | 173 |
| రాంగ్‌సైడ్ డ్రైవింగ్ | 38 | 3 |
| డ్రంక్ అండ్ డ్రైవ్ | 24 | 3 |

### వీకెండ్ పార్టీలతో ప్రమాదాలు..

- హయత్‌నగర్‌కు చెందిన భార్గవ్ యాదవ్, సైనిక్‌పురికి చెందిన చేతి వర్షిత్, ఓల్డ్ అల్వాల్‌కు చెందిన ప్రవీణ్, వైజాగ్‌కు చెందిన దినేశ్, మరో నలుగురు హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు. శుక్రవారం వీకెండ్ పార్టీ చేసుకొని అర్ధరాత్రి దాటిన తరువాత కారులో ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎదులాబాద్ సమీపంలోని మాదారం చౌరస్తా వద్ద అతివేగంగా వెళ్తూ విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో భార్గవ్, వర్షిత్ అక్కడికక్కడే మృతి చెందగా డ్రైవింగ్ చేస్తున్న ప్రవీణ్‌కు తీవ్ర గాయాలు కావడంతో దవాఖానలో చికిత్స పొందుతున్నాడు.
- హైదరాబాద్‌కు చెందిన వాస సాయి తేజ, వాస పవన్‌కుమార్, రాఘవేందర్ , శివ కుమార్, సాయికుమార్‌లతో పాటు సందీప్, శివ కుమార్ ఏడుగురు బంధువులు, స్నేహితులు కారులో నల్గొండ జిల్లాలోని వైజాగ్ కాలనీకి సరదాగా వెళ్లారు. ఇందులో ఒకే కుటుంబానికి చెందిన దాయాదుల పిల్లలు ఐదుగురు ఉన్నారు. వైజాగ్ కాలనీలో అర్ధరాత్రి వరకు ఉండి తమ కారులో తిరిగి హైదరాబాద్‌కు పయణమయ్యారు. యాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మాల్ సమీపంలో హైదరాబాద్ వైపు నుంచి వస్తున్న కారు యువకుల కారును ఢీకొట్టింది. ఇందులో సాయితేజ, పవన్, రాఘవేందర్‌లు అక్కడికక్కడే మృతి చెందగా మిగతా వాళ్లు తీవ్ర గాయాలకు గురయ్యారు.

### వయస్సుల వారీగా ప్రమాదాల్లో మృతులు

| | |
|---|---|
| 18 సంవత్సరాల లోపు | 10 |
| 18 నుంచి 25 | 47 |
| 25 నుంచి 35 | 47 |
| 35 నుంచి 45 | 47 |
| 45 నుంచి 60 | 55 |
| 60కిపైగా | 20 |



### అదే నిర్లక్ష్యం..

శివారుల్లో రోడ్లు ఖాళీగా ఉండడం ఒకటైతే జాతీయ రహదారులు మరింత ఖాళీగా ఉండే అవకాశాలుంటాయి. దానికి తోడు భారీ వాహనాలు కూడా జాతీయ రహదారులపై వేగంగా వెళ్తుండడంతో అనుకోని ఘటనలు జరుగుతున్నాయి. యాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రైవేట్ బస్సు అతివేగంగా వచ్చి కారును ఢీకొనడం, అదే బాధితుల కారు కూడా వేగంగా ఉండడంతో భారీ ప్రమాదం సంభవించినట్లు పోలీసులు చెబుతున్నారు. సాగర్ రహదారిపై డివైడర్ లేకపోవడంతో ఘోర ప్రమాదాన్ని చూడాల్సి వచ్చింది. ఇతర రహదారులలో చాలా వాటికి డివైడర్లున్నా సాగర్ రహదారికి తగిన డివైడర్లు లేకపోవడం ఆందోళన కల్గిస్తోంది. కాగా అతివేగం, మద్యం మత్తులో వాహనాలు నడుపొద్దంటూ పోలీసులు అవగాహన కల్పిస్తున్నా, నిర్లక్ష్యాన్ని కొందరు వీడడం లేదు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీసులు సూచిస్తున్నారు.

| రహదారి పేరు | మరణాలు |
|---|---|
| విజయవాడ(ఎన్-65) హైవే | 33 |
| వరంగల్ (ఎన్‌హెచ్ 163) | 26 |
| శ్రీశైలం (ఎన్‌హెచ్765) | 12 |
| జగదేవ్‌పూర్(ఎన్‌హెచ్161ఎఎ) | 2 |
| ఖమ్మం (ఎన్‌హెచ్-930) | 1 |
| సాగర్(ఎన్‌హెచ్19) | 20 |
| ఓఆర్ఆర్ | 6 |
| ఇతర రోడ్లు | 143 |



### మత్తులో మునిగితేలుతూ..

శివారుల్లో రోజు రోజుకు ఫామ్ హౌస్‌లు పెరుగుతున్నాయి. ఫామ్‌హౌస్‌లను కిరాయికి ఇచ్చేందుకు చాలా మంది సోషల్‌మీడియాను వాడుకుంటున్నారు, స్నేహితులు, కుటుంబ సభ్యులు, తోటి ఉద్యోగులు గ్రూప్ పార్టీలకు ఈ ఫామ్ హౌస్‌లను వాడుకుంటున్నారు. ఆయా గ్రామాలకు, నగరానికి దూరంగా ఈ ఫామ్ హౌస్‌లు ఉండడంతో అక్కడ పార్టీలతో యువత చిందులేస్తుంటారు. కొందరు మద్యంతో మత్తులో ఉండగా మరికొందరు డ్రగ్స్‌ను కూడా తీసుకుంటూ మత్తులోకి వెళ్తున్నారు. నేడు శివారులలోని ఫామ్‌హౌస్‌లన్నీ పబ్బులను మించిపోతున్నాయి, ఫామ్ హౌస్‌లే పబ్బుగా మారడంతో అక్కడ మత్తులో మునిగితేలుతున్నారు. ఇక్కడ పార్టీలు చేసుకుంటూ మత్తులో వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. మద్యం, ఇతర మత్తులో వాహనాలు నడుపవద్దని, ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలంటూ రాచకొండ పోలీసులు సూచిస్తున్నారు.

# రియల్ వెబ్‌సైట్‌లో గిరాకీ డల్

(మొదటిపేజీ తరువాయి)

మారింది. ముఖ్యంగా ప్రాపర్టీ లిస్టింగులతో ఆదాయాన్ని పొందే ఎన్నో సంస్థలకు ఇదొక సమస్యగా మారింది. తమ వెబ్‌సైట్లలో ప్రాపర్టీలను లిస్ట్ చేయడం ద్వారా వచ్చే ఆదాయం తగ్గిపోవడంతోపాటు, లావాదేవీ విజయవంతమైతే వచ్చే కమిషన్ కూడా కోల్పోతున్నారు. నగరంలో దెబ్బతిన్న గిరాకీతో బడా కంపెనీలు కూడా ప్రాపర్టీ వెబ్‌సైట్లను ఆశ్రయించడం లేదు. గతంలో వందలాది మంది మార్కెటింగ్ సభ్యులను కలిగి ఉన్నా సంస్థలు కూడా.. వెబ్‌సైట్ల ద్వారా కొనుగోలుదారులను ఆకర్షించేవి. కానీ ప్రస్తుతం పరిస్థితి అత్యంత దారుణంగా ఉండటంతో వెబ్‌సైట్లకు ఆదరణ కూడా తగ్గిపోతున్నది. ముఖ్యంగా ప్రాపర్టీలను ఆయా వెబ్‌సైట్లలో నమోదు చేసే ప్రక్రియ భారీగా తగ్గిపోతున్నది.

### గిరాకీ లేక... లిస్టింగ్ డల్

నిజానికి వెబ్‌సైట్లను ఆశ్రయించి లిస్టింగ్ చేసే కంపెనీలు కూడా సంబంధిత నిర్వాహకులకు నెలవారీగా చార్జీలను చెల్లించాల్సి ఉంటుంది. వీటిలో నెల, త్రైమాసికం, అర్ధ వార్షిక, వార్షిక విధానంలో సబ్‌స్క్రిప్షన్ ఫెసిలిటీతో రియాల్టీ సేవలను ఆయా వెబ్‌సైట్లు కంపెనీలకు అందిస్తాయి. ఒకసారి లిస్ట్ చేసిన తర్వాత సంబంధిత ప్రాపర్టీకి యునిక్ ఐడీతో క్రయవిక్రయాలను చేసే వీలు ఉండగా... ఒక ప్రాపర్టీని అందుబాటులో ఉన్న వెబ్‌సైట్లలో నమోదు చేసుకునే వీలు ఉంటుంది. కానీ మార్కెట్‌లో క్రయవిక్రయాలు లేక లిస్టింగ్ కూడా తగ్గిపోతుండటం రియల్ అమ్మకాల తీరును స్పష్టం చేస్తున్నాయి. నగరంలో ప్రస్తుతం 8కిపైగా కంపెనీలు ప్రధానంగా రియాల్టీ సేవలను అందిస్తున్నాయి. ఇందులో అన్నింట్లోనూ భారీ స్థాయిలో లిస్టింగ్ పడిపోతున్నట్లుగా తేలింది. ఇక ఇప్పటికే నమోదు చేయబడిన ప్రాపర్టీలకు కూడా లీడ్ జనరేషన్ తక్కువే ఉంటుందని వెల్లడైంది. అయితే కంపెనీలు అధికారికంగా ధ్రువీకరించడానికి నిరాకరిస్తుండగా... తగ్గిన లీడ్స్ 30 శాతానికి పైగా ఉంటుందని మాదాపూర్ కేంద్రంగా పనిచేస్తున్న ఓ రియల్ ఎస్టేట్ వెబ్‌సైట్ కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో ఆఫీస్ స్పేస్ విషయంలో తమ వెబ్‌సైట్‌ను ఆశ్రయించే వారి సంఖ్య వేలల్లో ఉండగా... ఆన్‌లైన్‌లో వెతుక్కునే కొనుగోలుదారులు భారీగా తగ్గిపోయారని, ఇక స్థిరాస్తి యజమానులు కూడా లిస్టింగ్‌కు ఆసక్తి చూపడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికే లిస్టింగ్ చేసిన వారు కూడా నిర్ణీత గడువులోగా రెన్యువల్ చేసుకునేందుకు ఆసక్తి చూపడం లేదని వ్యాఖ్యానించారు. ఇదంతా కూడా హైదరాబాద్ కేంద్రంగా మార్కెట్‌లో ఉన్న సంక్షోభమే కారణమని స్పష్టం చేస్తున్నారు. నగరంలో ప్రస్తుతం కేవలం వెస్ట్ సిటీలో టూ లెట్లు, ఓపెన్ ప్లాట్లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు, కమర్షియల్ స్పేస్ లిస్టింగ్ డిమాండ్ ఎక్కువగా ఉన్నట్లుగా తెలుస్తోంది.

# బార్లకు నేడే లక్కీడ్రా

సిటీబ్యూరో, జూన్ 12 (నమస్తే తెలంగాణ): జీహెచ్‌ఎంసీ పరిధిలోని బార్లకు నేడు లక్కీడ్రా తీయనున్నట్లు ఆబ్కారీ అధికారులు తెలిపారు. ఆబ్కారీ శాఖ జీహెచ్‌ఎంసీ పరిధిలోని 24 బార్లకు ఇటీవల జారీచేసిన నోటిఫికేషన్‌కు మద్యం వ్యాపారుల నుంచి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. మొత్తం 3,520 దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో బార్‌కు కనీసం 10కి పైగా దరఖాస్తులు రావడంతో లాటరీ పద్ధతిన బార్లను కేటాయించేందుకు ఆబ్కారీ అధికారులు చర్యలు చేపట్టారు. శుక్రవారం ఉదయం 11గంటలకు నార్సింగి, గండిపేట రోడ్డులోని కన్వెన్షన్స్ అండ్ ఎగ్జిబిషన్స్‌లో లక్కీ డ్రా నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ బార్లకు సంబంధించిన లక్కీ డ్రా తీయనున్నట్లు అధికారులు తెలిపారు.

**sf | సుందరం హోమ్**
**నమోదిత కార్యాలయం:** నెం. 21, పటుల్లాస్ రోడ్, చెన్నై-600 002. **కార్పొరేట్ కార్యాలయం:** సుందరం టవర్స్, నెం. 46, వైట్స్ రోడ్, చెన్నై-600 014.
**శాఖ కార్యాలయం:** ఫ్లాట్ నెం.101/1, మొదటి అంతస్తు, ఆక్స్‌ఫర్డ్ ప్లాజా, సరోజిని దేవీ రోడ్, సికింద్రాబాద్-500003, టెలి: 040-27806002.

**డిమాండ్ ప్రకటన**

**(సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద)**
SARFAESI యాక్ట్, 2002 క్రింద మీలోని ప్రతి ఒక్కరిపై కంపెనీ చర్యలు చేపట్టడం జరుగుతుందని దిగువ వివరించిన పార్టీలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. SARFAESI యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద రిజిస్టర్డ్ పోస్ట్ అక్నాలెడ్జ్‌మెంట్ డ్యూ ద్వారా మీలోని ప్రతి ఒక్కరికి విడిగా పంపబడిన నోటీసులు అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువలన ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోగా మీరు దిగువ తెలిపిన బకాయి మొత్తాన్ని ఉమ్మడిగా మరియు విడివిడిగా చెల్లించాల్సిందిగా ఇందుమూలంగా మీ ఇరువురిని/అందరిని కోరడమైనది. విఫలమైనచో కంపెనీ సదరు చట్టం క్రింద పేర్కొన్న విధంగా వడ్డీ మరియు వ్యయాలతో తమ బకాయిలను రాబట్టుకొనుటకు SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు సంక్రమించిన అన్ని లేదా ఏవైనా అధికారాలను వినియోగించుకుని ముందుకు సాగుతుంది. కంపెనీకి లభించే ఏదైనా ఇతర పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ ప్రకటన మీకు ఉద్దేశించబడినదని తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత & సహ-రుణగ్రహీత, పేరు & చిరునామా | ఫైల్ నెం. మొత్తం (బకాయి రూ.) | సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|
| 1 | శ్రీ కృష్ణయ్య కాసుల (రుణగ్రహీత), తిరుమల నగర్, అల్మాస్‌గూడ, బండ్లగూడ, హైదరాబాద్-500068, శ్రీమతి నారాయణమ్మ కాసుల (సహ-రుణగ్రహీత), 157, ఇర్విన్ మండలం, బండ్లగూడ, హైదరాబాద్-500068 | ఫైల్ నెం. 60012273 బకాయి మొత్తం (29.05.2025 నాటికి) రూ. 1,64,667/- (ఒక లక్ష అరవై నాలుగు వేల ఆరు వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే) + వాస్తవ చెల్లింపు తేదీ వరకు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర చార్జీలు. | అల్మాస్‌గూడ గ్రామం, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, అల్మాస్‌గూడ గ్రామ పంచాయతీ, రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, రంగారెడ్డి (ఈస్ట్) జిల్లా, ఎల్‌బినగర్ వద్ద గల ఆర్‌సిసి 945 చ.అ. ప్లింత్ ఏరియా కలిగిన, 150 చ.గజాలు లేదా 125.41 చ.మీటర్లు విస్తీర్ణం, సర్వే నెం.లు 98, 99, 100, 101 మరియు 112లో ప్లాట్ నెం.254 తూర్పు భాగంపై కొత్తగా నిర్మించబడిన ఇల్లు యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: 20' వెడల్పు రోడ్, దక్షిణం: ప్లాట్ నెం.263, తూర్పు: ప్లాట్ నెం.255, పడమర: ప్లాట్ నెం.254. ఎస్ఆర్ఓ రంగారెడ్డి (ఈస్ట్), టైటిల్ డీడ్ నం. 7210/2013లో మరింత వివరంగా మరియు విపులముగా పేర్కొనబడింది. |

నోటీస్ తేది: 29.05.2025
సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున, అధీకృత అధికారి.

# ఒంటరి వృద్ధులకు రక్షణేదీ?

(మొదటిపేజీ తరువాయి)

నుమానంతో ఇంకా ఈ కేసు దర్యాప్తు సాగిస్తున్నారు. ఈ కేసు ఇప్పటి వరకు ఛేదించకపోవడంపై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఒకప్పుడు హైదరాబాద్‌లో నేరం జరగొద్దు.. జరిగితే వెంటనే ఆయా కేసులను ఛేదించాలనే పట్టుదలతో పోలీసులు పనిచేసేవారు. ఇప్పుడు ఆ పట్టుదల ఏమైందనేదీ ప్రశ్నార్థకంగా మారింది. రాజేంద్రనగర్‌లోని అర్బిజ్ రెసిడెన్సీలో నివాసముండే రిటైర్డు బ్యాంకు ఉద్యోగి అబ్దుల్లా(77), రిటైర్డు పాలిటెక్నికల్ కాలేజీ లెక్చరర్ రిజ్వాన్ బేగం(70) దంపతులను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడు బాధితులైన అబ్దుల్లా వద్ద గతంలో డ్రైవర్‌గా పనిచేసిన షకీల్‌గా గుర్తించారు. షకీల్ తన స్నేహితుడైన ముజీబుద్దీన్‌తో కలిసి ఈ హత్య చేసినట్లు నిర్ధరణ కావడంతో ఇద్దరిని రాజేంద్రనగర్ పోలీసులు ఇటీవల అరెస్ట్ చేశారు. 8 నెలల క్రితం ఉద్యోగం నుంచి తీసేయడంతో, మరెక్కడ కూడా ఉద్యోగం దొరకక వృద్ధులపై పగ పెంచుకున్న షకీల్, వృద్ధులు నివాసముండే అపార్టుమెంట్‌లోకి బుర్కాతో తెలిసిన వ్యక్తులుగా లోపలికి వెళ్లి ఈ దారుణానికి ఒడిగట్టినట్లు సైబరాబాద్ పోలీసులు వెల్లడించారు.

నగర శివారులోని కందుకూర్ గ్రామ శివారులో వ్యవసాయ క్షేత్రంలో నివాసముండే నాగర్‌కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన ఊశయ్య(70), శాంతమ్మ(65) దంపతులను గుర్తుతెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేశారు. ఈ కేసును చాలెంజ్‌గా తీసుకున్న రాచకొండ పోలీసులు దర్యాప్తు చేపట్టి ఈ కేసుతో పాటు మరుగున పడిపోయిన మరో కేసును కూడా ఛేదించారు. దాసర్లపల్లి గ్రామానికి చెందిన శివకుమార్(25) మద్యం మత్తులో ఈ వృద్ధ దంపతులను హత్య చేసినట్లుగా నిర్ధారించారు. నిందితుడు ఒంటరి మహిళలు కన్పిస్తే వాళ్లపై లైంగికదాడి, లైంగికదాడి యత్నానికి పాల్పడే స్వభావం ఉండడంతో పోలీసులు లోతైన దర్యాప్తు జరపడంతో 2023లో ఫామ్ హౌస్‌లో ఒక మహిళను హత్య చేసిన ఘటన కూడా వెలుగులోకి వచ్చింది.

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**జ్యోతిష్యం**
★ మీ ఇంట్లో ఏవైనా సమస్యలా? వెంటనే మాతాజీని కలవండి... లేదా సంప్రదించండి... 100% మీ సమస్యలు పరిష్కరింపబడతాయి... నమ్మకంతో రండి. మా సర్వీసెస్: ప్రేమవివాదాలు, భార్యాభర్తల వివాదాలు, అత్తాకోడళ్ల గొడవలు, వ్యాపార సంబంధిత గొడవలు లేక నష్టాలు, భూవివాదాలు, కోర్టుకేసులు, శత్రువులచే నష్టపోవడం లేదా ప్రయోగం చేయబడటంవల్ల బాధపడుతున్నారా? చేతబడి ప్రభావంవల్ల మీకు నష్టం కలుగుతుందా? ఇలాంటి ఎన్నో సమస్యలకు మా వద్ద పరిష్కారం దొరుకుతుంది (శాశ్వత నిర్మూలన). 9493752059, 7396481861. NT-325342

**GOLD FINANCE**
★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325347

**OLD AGE HOME**
★ వృద్ధులు, NRI's లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ @ మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్నవారికి 24/7 మెడికల్. ఉప్పల్ & చీర్యాల్ X రోడ్. మీన్స్ హోమ్స్, భో, వ. 7981467036, 9391039990, 6281125552. NT-342986

**PLOT FOR SALE**
★ 3 వేల నుండి 16 వేల వరకు గజం, HMDA & RERA అప్రూవ్డ్ & GP Plots (LRS) కలవు. వరంగల్ హైవే, విజయవాడ సాగర్ హైవేలలో ఓపెన్ ప్లాట్లు 70% లోన్ & EMI తో కలవు. ఫోన్: 8109994456. NT-325330
★ శ్రీశైలం హైవేలో RRR దగ్గరలో DTCPలో ప్లాట్లు ఇప్పుడు 8,000/- రూపాయలుగల గజం ప్లాట్లు కేవలం 4,000/- రూపాయలకు ఇవ్వబడును. Ph: 9177619716. NT-343067

**HMDA PLOTS**
★ Foxconn Estates @ ఎలిమినేడు కొంగర కలాన్ దగ్గర Rs. 13,500/- Sq.Yd., ORR Exit No.10 బండరావిరాల, Rs. 22,000/- Sq.Yd., ఆ॥డె॥ స్పాట్ రిజి॥. ఫోన్: 8464919899. NT-343034

**FLAT FOR SALE**
★ Jodimetal Narapally Ultra Affordable 2BHK Flat 846 Sft. for 28 Lakhs only. 2 Flats Left Ready to occupy, Including Amenities. Ph: 9381207529. NT-2155

**HOUSE FOR RENT**
★ 3BHK East Facing Independent House with Car Parking, Commercial & Residential purpose @ Kowkoor, Nr. Yapral, Secunderabad, Alwal Municipality. Ph: 9848992587. NT-342990

**WANTED**
jobs Apply Now!
★ Wanted Security Guards to work in Twin City. Salary: 15,000/- to 17,000/- + ESI & PF, Age: up to 35 Years. Contact No. 9133377645 / 44 / 48. NT-336395

**CHANGE OF NAME**
★ I, MOGLA GOUD MOGEKAR SMITA (Old Name), D/o. Mogla Goud Mogekar, R/o. 1-30-62/1, Tirumala Nagar, Kanajiguda, M.D. Farm Road, Alwal. Changing My Name as MOGEKAR SMITHA GOUD (New Name) for Passport & future Records, Affidavited on 11-06-2025. NT-10025
★ I, KURMA MANASA, W/o. Kurma Manikyam, Aged about 27 years, R/o. H.No. 2-42, Ilapur, Patancheru, Sangareddy District, Telangana State-502 319. Before Marriage My Name was "TULJAGARI HARITHA", After Marriage My New Name Changed as "KURMA HARITHA" for all future purpose. NT-325291
★ I, MOHAMMED HAMMAD QURMOSHI, S/o. Ahmed Qurmoshi, R/o. 5-92 Errakunta Barkas, Hyderabad, Telangana-500 005, have Changed My Name to MOHAMMED QURMOSHI. NT-325292
★ I, FOUQIA MAJID, W/o. Ahmed Qurmoshi, R/o. 5-92 Erragunta, Barkas, Hyderabad, Telangana-500 005, have Changed My given Name FOUQIA and Surname MAJID. NT-325292

**CHANGE OF NAME**
★ I, KAVALI SAI KUMAR, S/o. Kavali Mohan Raj, R/o. 2-4-665/21/A, Sundar Nagar, Kacheguda Hyderabad, Telangana. Changed My Son Name from KAVALI GOVINESH to KAVALI SAURAV as for Astrology. NT-343085
★ I, KAVALI SAI KUMAR, S/o. Kavali Mohan Raj, R/o. 2-4-665/21/A, Sundar Nagar, Kacheguda Hyderabad, Telangana. Changed My Son Name from KAVALI RISHWA to KAVALI GAURAV as for Astrology. NT-343085
★ I, KOTRA MANJULA, W/o. Kotra Damodhar Goud, R/o. H.No. 3-14-116/452, Plot No. 452, Judges Colony, Mansoorabad, Hyderabad, R.R. District, Telangana. My Name is mentioned as KOTRA MANJULA in my Aadhaar Card and my Passport. Request is to Change My Name in my Husband's Passport from MANJULA GOUD KOTRA to KOTRA MANJULA. NT-350680
★ I, CHALLURI SNIGDHA, D/o. Ch.Venkata Ramana Reddy, R/o. Plot No. 35, Rd.No. 3, Tirumala Hills, Dilsukhnagar, Telangana-500 036, have Changed My Name to Ch.SNIGDHA REDDY for all future purposes. NT-350679
★ I, BYROJU RAMESH, S/o. Byroju Shankara Chary, R/o. H.No. 8-52, Plot No. 44/A, Sundaraiah Nagar Colony, Subhash Nagar, Kammaguda, Turkayamjal, R.R. Dist., T.G. My Son's Name as per existing Records is BYROJU MONWIK SAI. I shall henceforth be known My Son's Name as BYROJU MOHANADITYA for all purposes. NT-350679
★ I, BYROJU RAMESH, S/o. Byroju Shankara Chary, R/o. H.No. 8-52, Plot No. 44/A, Sundaraiah Nagar Colony, Subhash Nagar, Kammaguda, Turkayamjal, R.R. Dist., T.G. My Son's Name as per existing Records is BYROJU JASWIK SAI. I shall henceforth be known My Son's Name as BYROJU VIKRAMADITYA for all purposes. NT-350679

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, 8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L: 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

# చితికిపోతున్న చిరు వ్యాపారులు

(మొదటిపేజీ తరువాయి)

దీంతో పండ్లు, కూరగాయలు, పాల ప్యాకెట్ల నుంచి మాంసం ఉత్పత్తుల దాకా అన్నీ ఆన్‌లైన్ బుకింగ్స్‌తో ఇంటి వద్దకే వచ్చేంతగా మారిపోయింది. దీని ప్రభావం వీధి వ్యాపారాలు, కిరాణా దుకాణాలపై తీవ్రంగా పడింది. చేసేదేమీ లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో నగరంలోని చాలా ప్రాంతాల్లోని రోడ్ల వెంట ఉన్న చిరు వ్యాపారులు, కాలనీల్లో ఉన్న చిన్న చిన్న దుకాణాలను మూసేస్తున్నారు.

### వెలవెలబోతున్న వారాంతపు సంతలు

ఆన్‌లైన్ క్విక్ కామర్స్ యాప్‌లు వచ్చిన తర్వాత ప్రజలు తోపుడు బండ్లు, రోడ్ల వెంట ఉండే చిన్నచిన్న పండ్లు, టిఫిన్ బండ్లు, కూరగాయల దుకాణాలు, కిరాణా షాపులు, వారంతపు సంతలకు వెళ్లడం పూర్తిగా తగ్గించేశారు. రద్దీగా ఉండే కాలనీల్లో ఏర్పాటు చేస్తున్న వారాంతపు సంతలు వెలవెలబోతున్నాయి. పండ్లు, కూరగాయలు, నిత్యావరసర సరకులను ఆర్డర్ చేసిన నిమిషాల్లోనే ఇండ్లకు చేరుతుండటంతో ఆన్‌లైన్ విధానం వైపే మొగ్గు చూపుతున్నారు. తక్కువ సమయంలో ఇండ్లకు చేర్చడంతో పాటు ఆఫర్ల పేరిట దుకాణాల్లోని ధరల కంటే తక్కువకే ఇస్తున్నారు. బయట దొరికేదాని కంటే తక్కువకే ఇస్తుండటంతో ప్రజలు ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసేందుకే మొగ్గు చూపుతున్నారు. మరోవైపు తొలిసారి బుక్ చేసుకున్నవారికి క్యాష్ బ్యాక్, ప్రత్యేక ఆఫర్లను అందిస్తుండటంతో వినియోగదారులు క్విక్ కామర్స్ యాప్‌లకు ఆకర్షితులవుతున్నారు. ధరలు కూడా అందుబాటులో ఉండటం, సమయం ఆదా అవుతుండటంతో బయట కొనుగోలు చేయాల్సిన అవసరం ఉండదని వినియోగదారులు భావిస్తున్నారు. ఇదంతా చిరు వ్యాపారులపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. కొనుగోళ్లు, ఆదాయం గతం కంటే సగానికి పడిపోవడంతో ఉపాధి కోల్పోతున్నారు.

### డిస్కౌంట్లతో ఆకట్టుకుంటున్న మాల్స్, సూపర్ మార్కెట్లు

గ్రేటర్ హైదరాబాద్‌లో పుట్టుకొస్తున్న మాల్‌లు, సూపర్ మార్కెట్లు కూడా కిరాణా దుకాణాలపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయి. సూపర్ మార్కెట్లలో నిత్యావసర సరకులు, కూరగాయలు, పండ్లు, ఇతర వస్తువులు తక్కువ ధరలకు లభిస్తాయనే భావనతో వినియోగదారులు నెలకు సరిపడా తీసుకునేందుకు వాటిపైనే ఆధారపడుతున్నారు. అదేవిధంగా కిరాణా, కూరగాయలు, పండ్లతో పాటు పాలు, దుస్తులు, ఎలక్ట్రానిక్ వస్తువులు, గృహోపకరణాలన్నీ సూపర్ మార్కెట్లలో ఉండటంతో అన్ని వస్తువులు ఒకే దగ్గర, ఒకేసారి తీసుకోవచ్చని ప్రజలు వాటివైపు మొగ్గు చూపుతున్నారు. సూపర్ మార్కెట్లలో ఒకేసారి అన్ని రకాల వస్తువులను తక్కువ ధరలకు కొనుగోలు చేయడంతో పాటు సమయం కూడా కలిసొస్తుందనే భావనతో కిరాణా దుకాణాలు, కూరగాయల దుకాణాలు, వారాంతపు సంతలకు వెళ్లడంలేదు. నగరంలో పెరుగుతున్న పాశ్చాత్య సంస్కృతికి పేద, మధ్య తరగతి ప్రజలు అలవాటు పడుతున్నారు. దీంతో మాల్స్, సూపర్ మార్కెట్లలో ఏర్పాటు చేసిన వసతులకు ఆకర్షితులవుతున్నారు. ఆఫర్లు, తక్కువ ధరలు ఉంటుండటం కూడా వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి.

### నాణ్యత లేదు..

ఆన్‌లైన్ ఆర్డర్లకు పెరుగుతున్న విపరీతమైన డిమాండ్‌ను క్విక్ కామర్స్ సంస్థలు క్యాష్ చేసుకుంటున్నాయి. నాణ్యత లేని సరకులు, కూరగాయలను సరఫరా చేస్తూ వినియోగదారుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయి. ఇటీవల ముంబై నగరంలోని జెప్టో గోడౌన్ డంపింగ్ యార్డులా దర్శనమివ్వడమే దీనికి నిదర్శనం. బూజుపట్టిన ఆహార పదార్థాలు, కుళ్లిన కూరగాయలను ప్రజలకు సరఫరా చేస్తుండటాన్ని అక్కడి అధికారులు బట్టబయలు చేశారు. గ్రేటర్ హైదరాబాద్‌లోనూ పలు హోటళ్లు, మాల్స్‌ల్లో శుభ్రత లోపించి, కుళ్లిన మాంసం, ఆహారపదార్థాలు పట్టుబడుతున్నాయి. వీటినే జెప్టో, బిగ్ బాస్కెట్, బ్లింకిట్ వంటి క్విక్ కామర్స్ సంస్థలు డెలివరీ చేస్తున్నాయి. ఆఫర్లు, డిస్కౌంట్ల పేరిట వినియోగదారులు కూడా అవేమీ పట్టించుకోవడం లేదు. ఆన్‌లైన్ ఆర్డర్ల ద్వారా కొనుగోలు చేసిన ఆహార పదార్థాలు తిని రోగాల బారిన పడే ప్రమాదముంది. వీలైనంత వరకు ఆన్‌లైన్ డెలివరీలను నమ్ముకోకుండా దుకాణాల్లో నచ్చిన, నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేసుకోవడం మంచిదని నిపుణులు సైతం సూచిస్తున్నారు. దీంతో చిరు వ్యాపారులకు ఆర్థిక చేయూత ఇవ్వడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనం సాగించవచ్చని అభిప్రాయపడుతున్నారు.

### ఆన్‌లైన్ డెలివరీలతో పడిపోయిన అమ్మకాలు

నేను నార్సింగిలో ఆరేండ్లుగా కూరగాయల దుకాణం నిర్వహిస్తున్నా. ఇటీవల ఆన్‌లైన్ డెలివరీ యాప్‌ల ప్రభావం నాలాంటి చిరు వ్యాపారులపై తీవ్రంగా పడింది. కూరగాయల అమ్మకాలు గతంతో పోలిస్తే 50 శాతం వరకు తగ్గాయి. కూరగాయలు కొనేందుకు కూలీ పనులు చేసుకునేవాళ్లు కూడా రావడం తగ్గించారు. ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేయడం వల్ల తక్కువ ధరతో పాటు ఇంటి వద్దకే వస్తున్నాయని దుకాణాలు, వారాంతపు సంతలకు వెళ్లడం లేదు. మార్కెట్ ధరల కంటే ఆన్‌లైన్ యాప్ వాళ్లు ఎలా తక్కువకు ఇస్తున్నారో అర్థం కావడంలేదు. మా ప్రాంతంలో భవన నిర్మాణాలు జరుగుతున్నాయి కాబట్టి కొంతవరకు ఇబ్బంది లేదు. కానీ నగరంలో ప్రధాన ప్రాంతాల్లో వీధి వ్యాపారులు, చిన్న చిన్న దుకాణాల వాళ్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అద్దెలు చెల్లించలేక వేరే పనుల్లో చేరుతున్నారు. – రాజు, కూరగాయల దుకాణాదారుడు, నార్సింగి

# క్రిప్టో కరెన్సీలో పెట్టుబడితో లాభాలంటూ..

## వ్యాపారి వద్ద రూ. 2.02 కోట్లు బురిడీ

సిటీబ్యూరో, జూన్ 12 (నమస్తే తెలంగాణ): క్రిప్టోకరెన్సీలో పెట్టుబడి పెడితే భారీ లాభాలొస్తాయంటూ నమ్మిస్తూ ఓ వ్యాపారి వద్ద నుంచి సైబర్‌నేరగాళ్లు రూ. 2.02 కోట్లు కొట్టేశారు. అల్మాస్‌గూడకు చెందిన ఒక వ్యాపారికి ఢిల్లీ నుంచి సతీశ్ దుబేను మాట్లాడుతున్నానంటూ ఫోన్ వచ్చింది. తాను ఇన్వెస్ట్‌మెంట్స్‌లో సలహాలు సూచనలు ఇస్తానని, క్రిప్టో కరెన్సీకి చెందిన కంపెనీలో నేను ఒక ప్రమోటర్‌నంటూ పరిచయం చేసుకున్నాడు. క్రిప్టోకరెన్సీ (యూఎస్‌డీటీ)పై పెట్టుబడి పెడితే మంచి లాభాలొస్తాయని మా మాట నమ్మండి, మీకు కూడా ఈ మార్కెట్‌పై అవగాహన ఉంది ఆలోచించండంటూ సూచించాడు. దీంతో బాధితుడు రూ. 9 లక్షలు యూఎస్‌డీటీపై పెట్టుబడి పెట్టి కొంత లాభాన్ని ఆర్జించాడు. ఆరు నెలల పాటు వీళ్ల మధ్య సంభాషణలు, క్రిప్టో కరెన్సీలో పెట్టుబడి లావాదేవీలు జరుపుతూ వెళ్లాడు. అయితే అప్పటి వరకు తక్కువ మొత్తంలో పెట్టుబడులున్నాయని, వీఐపీ-1, వీఐపీ-2 గ్రూప్‌లలో పెట్టుబడులు పెడితే ఎక్కువ లాభాలొస్తాయంటూ నమ్మించాడు. వాళ్ల మాటలు విన్న బాధితుడు ఒకే సారి రూ. 1.35 కోట్లు పెట్టుబడి పెట్టాడు. మరుసటి రోజు యూబీఐటీ ఎక్స్ఛేంజ్ హ్యాక్ అయ్యిందని, మీ పెట్టుబడికి ఎలాంటి ఇబ్బంది లేదని, 100 శాతం గ్యారంటీ తమదంటూ చెప్పుకున్నారు. మీరు ట్రేడింగ్ చేయకున్నా 30 శాతం మీ వ్యాలెట్‌లో లాభాలు పెరిగిపోతాయని మరింత పెట్టుబడి పెట్టించారు. అయితే కొన్నిరోజులు హ్యాక్ అయ్యిందని చెప్పిన సైబర్‌నేరగాళ్లు చివరకు ఆ వెబ్‌సైట్, యాప్ పనిచేయకుండా చేశారు. మోసమని గుర్తించిన బాధితుడు రాచకొండ సైబర్‌క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేశాడు. 12 దఫాలుగా రూ. 2,02,90,840 కోట్లు పెట్టుబడిగా పెట్టానని, తనను సైబర్‌నేరగాళ్లు మోసం చేశారంటూ పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# బెంగుళూరు టు హైదరాబాద్

## రూ. 1.5 లక్షల విలువ చేసే డ్రగ్స్ పట్టివేత

సిటీబ్యూరో, జూన్ 12 (నమస్తే తెలంగాణ): బెంగుళూరు కేంద్రంగా నగరంలో డ్రగ్స్ విక్రయిస్తున్న ఒక వ్యక్తిని రంగారెడ్డి జిల్లా ఆబ్కారీ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అరెస్టు చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ జీవన్‌కిరణ్ వివరాల ప్రకారం...ఉప్పల్‌కు చెందిన వెంకట్ మోతీ కుమార్ రియల్‌ఎస్టేట్ కంపెనీలో ఉద్యోగి. వచ్చే జీతం సరిపోకపోవడంతో చెడు వ్యసనాలకు అలవాటు పడి కొంత కాలంగా డ్రగ్స్ దందా చేస్తున్నాడు. బెంగుళూరులో గ్రాము ఎండీఎంఏ రూ.3 వేలకు కొనుగోలు చేసి, నగరంలో గ్రాము రూ.5 వేల నుంచి రూ.6 వేలకు విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం ఉప్పల్ బండ్లగూడ నుంచి నాగోల్ ప్రాంతానికి ద్విచక్రవాహనంపై డ్రగ్స్ తీసుకెళ్తున్న వెంకట్‌ను నాగోల్‌లోని ఆనంద్‌నగర్‌లో పట్టుకుని తనిఖీ చేయగా అతడి వద్ద 21.3గ్రాముల ఎండీఎంఏ డ్రగ్ లభించింది. నిందితుడిని అరెస్టు చేసి, రూ.1.5లక్షల విలువ చేసే ఎండీఎంఏతో పాటు ద్విచక్రవాహనం, సెల్‌ఫోన్‌ను సీజ్ చేశారు.

మల్కాజి గిరి ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 1.120కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ధూల్ పేట్‌లో గంజాయి అమ్మకాలకు పాల్పడుతున్న గౌరిబాయిని అరెస్టు చేశారు. ఆమె వద్ద నుంచి 1.280కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కుత్బుల్లాపూర్ పాషా గ్రౌండ్ ప్రాంతంలో గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న బీదర్ నివాసి మజహర్ ఉద్దినను ఎస్‌టీఎఫ్ బృందం అరెస్టు చేసి, అతడి వద్ద నుంచి 1.090కిలోల గంజాయితో పాటు బైక్, సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు.

# ఫిట్‌నెస్ లేని 31 బస్సులపై కేసు

సిటీబ్యూరో, జూన్12, (నమస్తే తెలంగాణ): నగరంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బస్సులపై ఆర్టీఏ దృష్టి సారించింది. ఈ మేరకు పలు బస్సులను తనిఖీ చేసి ఫిట్‌నెస్ లేని 31 బస్సులపై కేసులు నమోదు చేశారు. విద్యాసంస్థల బస్సులు నిబంధనలు పాటించకుండా రోడ్డు ఎక్కితే వాహనాలు సీజ్ చేయడంతో పాటు నిర్వాహకులపై కేసు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు. పాఠశాలలు ప్రారంభం కావడంతో ఆర్టీఏ అధికారులు విద్యాసంస్థల బస్సులపై నిఘా పెట్టారు. ఇటీవల విద్యాసంస్థల బస్సులకు ఆర్టీఏ అధికారులు నిబంధనలు పాటించాలని సూచనలు చేసిన విషయ తెలిసిందే. అయినా కొన్ని విద్యాసంస్థలు నిబంధనలను కాతర్ చేయకుండా రోడ్డుఎక్కాయి. అందులో భాగంగా భాష్యం గ్యాస్ ఢిల్లీ వరల్డ్ పబ్లిక్ స్కూల్ తదితర విద్యాసంస్థల బస్సులపై కేసులు నమోదు చేశారు.